# సప్తపది

**—బి.రఘురామరాజు**

"పిల్లల సంగతి సరే! ఎం.ఫిల్.లు, పి.హెచ్.డి.లు చేసిన తోటి లెక్చరర్లు కూడా సంస్కారం లేకుండా సూటిపోటి మాటలు అంటుంటే ఏమనుకోవాలి?" అందామె.

"ఏమన్నారేమిటి?" అడిగాడు గోపాలరావు.

"ఇన్నాళ్ళూ గోపాలరావుగారు బాచిలర్‌గా ఎందుకు మిగిలిపోయాడా అని తలలు బాదుకున్నాం. కానిప్పుడర్థమైంది — కాత్యాయని మేడం రాకకోసం నిరీక్షించారన్న మాట వారు — ఇలా వాళ్ళు కామెంట్ చేస్తుంటే చెవులారా విన్నాను నేను" అంది కాత్యాయని. ఆనకట్ట తెంచుకున్న నదిలా వస్తున్న కన్నీటిని ఆపుకోవడం ఆమె తరం కాలేదు ఈసారి.

"మిమ్మల్ని చూడాలని ఎన్నోసార్లు అనిపించినా, గోడల మీద ఆ రాతలు గుర్తొచ్చి..." మాటలు ఆపేసి ఏడ్వసాగిందామె. దుఃఖ ప్రవాహంలో ఆమె మాటలు కొట్టుకుపోతున్నాయి.

"పోనీలే కాత్యాయనీ,! తెలిసీ తెలియని కుర్ర వయస్సు వాళ్ళది. పెద్దవాళ్ళం మనమే సర్దుకుపోవాలి. విద్యార్థులు మన పిల్లల్లాంటి వాళ్ళు. వాళ్ళని క్షమించి వదిలేయాలి. అంతేగాని అలా ఏడిస్తే ఎలా?" ఆమెను ఓదార్చుతున్నాడు గోపాలరావు.

సరిగ్గా ఆ సమయానికి, ఆ ఇంట్లో అడుగు పెట్టాడు జగన్నాథం.

"రావోయ్ రా! ఇన్నాళ్ళకు దయ తలిచావన్న మాట!" మంచం మీద సర్దుకుని కూర్చుంటూ అన్నాడు గోపాలరావు. "ఎలా వుందిరా యిప్పుడు?—" ఆప్యాయంగా పలకరించాడు జగన్నాథం.

"టైఫాయిడ్ అన్నాడు. జ్వరం తగ్గింది కాని చెప్పలేనంత నీరసం. ఏ పనీ చెయ్యాలనిపించదు. అందుకే కాలేజీకి ఓ నెలరోజులు సెలవు కూడా పెట్టేశాను. అన్నట్లు అందరూ కులాసాయేనా?" అని కుశలప్రశ్న వేశాడు గోపాలరావు. మిత్రులిద్దరూ మాటల్లో పడ్డంతో, వెళ్లి వస్తానంటూ లేచి నిలబడిందామె. ఆమెకేసి పరిశీలనగా చూశాడు జగన్నాథం.

వయసు నలభై అయిదు దాకా వుండొచ్చు. చెవుల దగ్గర నెరుస్తున్న జుత్తు. తిన్నగా సాగిన ముక్కు. పెద్ద కళ్ళు. మనిషి అంత పొడుగరీ కాదు. పొట్టీ కాదు. లేత పసుపురంగు చీరెలో హుందాగా కనబడుతోంది. "ఎవర్రా ఆవిడ?" ఆమె వెళ్ళింతర్వాత అడిగాడు జగన్నాథం.

కాత్యాయని అని మా కాలేజీలోనే పనిచేస్తోంది. భర్త ప్రమాదంలో పోయి పదేళ్ళవుతోంది. పదిహేనేళ్ళ బాబుతో ఒంటరిగా వుంటోంది. నిప్పులాంటి మనిషి. నాతో కొంచెం చనువుగా వుంటోందని, కాలేజీలో కుర్రాళ్ళు గోడలమీద ఏదో రాశారట. ఆ సంగతే చెప్పి ఏడ్చింది ఇందాకా. ఏం లోకమో..." నిరాశగా అన్నాడు గోపాలరావు.

ఏం మాట్లాడాలో తోచక, చుట్టూ పరిసరాల్ని చూడ్డం మొదలు పెట్టాడు జగన్నాథం. దుమ్ముతో పేరుకుపోయిన నేలమీద నడిచిన వాళ్ళ కాలి అడుగులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. టేబుల్ మీద చెల్లాచెదురుగా పడిన పుస్తకాలు, మేకులకు తగిలించి వున్న నాలుగు జతల మాసిన దుస్తులు, మూటలకి వేలాడుతున్న సాలెగూళ్ళు — అచ్చం బ్రహ్మచారి యిల్లు ఎట్లా వుండాలో అలాగే వుంది ఆ ఇల్లు.

ఆ ఇంట్లో, కిటికీ చేరువున మంచం మీద పడుకుని వున్నాడు గోపాలరావు. సగానికి పైగా నెరిసిన అతని జుత్తులో తెల్ల వెంట్రుకలు వెండి దారాల్లా మెరుస్తున్నాయి. ఎప్పుడూ నిండుగా వుండే అతను, జ్వరం తాకిడికేమో — వేసవిలో చిక్కిపోయిన గోదావరిలాగా బక్కగా, బలహీనంగా వున్నాడు. ఆ నవ్వులో, ఆ చూపుల్లో మునుపటి కాంతి కనిపించలేదు జగన్నాథానికి.


"ఆవుని పొద్దున ఎప్పుడుందిరా మెయిలు?" మౌనాన్ని భంగపరుస్తూ అన్నాడు జగన్నాథం.


"ఇప్పుడైతే వచ్చావో, లేదో, అప్పుడే వెళ్ళిపోతావుట్రా?" ఆశ్చర్యంగా అడిగాడు గోపాలరావు.

"నే వచ్చింది ఒంటరిగా వెళ్ళడానికి కాదురా. నిన్ను కూడా వెంట తీసుకెళ్ళడానికి, వసుంధర మరీ మరీ చెప్పింది నిన్ను తీసుకురమ్మని. అక్కడ నాలుగు రోజులుండి, బాగా కోలుకున్నాక తిరిగొద్దువు గాన్లే—" అని అంటున్న మిత్రుడి మాటలను కాదనలేకపోయాడు గోపాలరావు.

** ** **

"ఇదోయ్ నీ గది! గాలీ,వెలుతురూ పుష్కలం





ఒకరి దగ్గర నన్ను, ఇంకొకరి దగ్గర నసుంధరను వుండిపొమ్మని వాళ్ళనడం మాకేమీ నచ్చలేదు. మేం ఒకర్ని విడిచి ఒకరం వుండడం సాధ్యం కావడం లేదురా! పిల్లలేమో — ఈ వయసులో కూడా మురిపాలు, ముచ్చట్లా' — అని అపార్థం చేసుకుంటున్నారు'' సరదాగా వుండే జగన్నాథం ముఖంలో విచారం దోబూచులాడడం గోపాలరావుకి ఆశ్చర్యాన్ని కలిగించింది. అందుకే మౌనంగా వుండిపోయాడతను.

గా వస్తాయి లోపలికి — కిటికీ తెరిచావంటే వెనుక పూలతోటలు కన్పడుతుంది. వెన్నెల రాత్రులయితే, చంద్రుడు లోపలికి తొంగి చూస్తాడు. వెనుక బాత్రూం. ఎవర్నీ అడక్కుండా వేరుగా వెళ్ళడానికి వీలుంది నరేనా!''

గదంతా కలయతిరుగుతూ, గోపాలరావుకి వివరించాడు జగన్నాథం.

జగన్నాథంకి యాభై అయిదేళ్ళుంటాయి. బక్కగా, పొడుగ్గా వుంటాడు. పొడుగాటి ముక్కు, విశాలమైన నుదురు, కాంతివంతమైన కళ్ళు, నవ్వుతూ ఎదుటి వాళ్ళను నవ్విస్తూ మనిషి చాలా హుషారుగా వుంటాడు. ముడతలు పడ్డ చర్మాన్ని చూసే అనుకోవాలి గాని, మాటల్ని, చేతల్నిబట్టి ఎవరూ అనుకోరు అతనికి యాభై ఏళ్ళు దాటాయని...

ప్రశాంతమైన ఆ పల్లెటూరి వాతావరణాన్ని, ఆప్యాయతకి మారుపేరైన జగన్నాథం దంపతుల్ని చూడగానే అనిపించింది గోపాలరావుకి — నాలుగు రోజులేం ఖర్మ, జీవితమంతా అక్కడే వుండినా విసుగుపట్టదని.

''పిల్లలు తమదగ్గరికి ఎప్పుడైనా పిలుస్తుంటారా మిమ్మల్ని?'' జగన్నాథాన్ని అడిగాడు గోపాలరావు ఓ రోజు.

''పిలవకేం! చాలాసార్లు పిల్పిస్తుంటాం మేమిద్దరమూ కలిసి. తమ దగ్గరే వుండిపొమ్మని కూడా బతిమాలుతుంటారు. కాని, వీళ్ళే దేశానికి సరిహద్దులు నిర్ణయించినట్టు — ఒకడికేమో హిమాచల్ ప్రదేశ్‌లో వుద్యోగం, ఇంకొక్కడికేమో తమిళనాడులో, ఆ వాతావరణాన్ని ఈ వయస్సులో తట్టుకోగలమా?'' అంటూ సంభాషణని మధ్యలో ఆపేసి చుట్టూ వున్న ప్రకృతికేసి గంభీరంగా చూడసాగాడు జగన్నాథం.

రోజంతా అలసిన సూర్యుడు, పడమటింట పడక సిద్ధం చేసుకుంటున్నాడు. పూలమొక్కలు సంధ్యగాలికి పరవశిస్తూ తలలూపుతున్నాయి.

''అన్నిటికన్నా ముఖ్యమైన సంగతొకటి వుందిరా!

''ఇవన్నీ సంసార సాగరంలో తప్పదోయ్! నీకేం? ఏ బాదర బందీల్లేని బ్రహ్మచారివి. నిన్ను చూస్తుంటే ఈర్ష్యగా వుంది!'' అంటూ నవ్వి భుజం మీద చరిచి ''ఒరేయ్ గోపాలం! ఎప్పుడైనా పెళ్ళి చేసుకోవాలని అనిపిస్తుందట్రా నీకు?'' అంటూ అడిగాడు జగన్నాథం.

''పెళ్ళి చేసుకోవాలని అనిపించే వయసులోనే అనిపించలేదు. ఇప్పుడెందుకు అనిపిస్తుందోయ్, నీ పిచ్చిగాని! నాలో ఒకసారి, పెళ్ళి చేసుకోకుండా ఉండలేమా?'' అని అనిపించింది. 'ఉండగలము' అని అనుకున్నాను. ఉండిపోయానంతే! అయినా మనిషి పెళ్ళి గురించి తీవ్రంగా ఆలోచించే వయసు 20—35 మధ్య కాలం. ఆ కాలాన్ని జయిస్తే,

తర్వాత పెళ్ళి చేసుకోకుండా ఉండడం పెద్ద నేరమేమీ కాదు. నేనా డేంజరస్ పీరియడ్ దాటి కూడా పదిహేనేళ్ళవుతోంది. ఇప్పుడు పెళ్ళి ఆలోచన వచ్చే ప్రసక్తే లేదు'' తొణక్కుండా అంటున్న గోపాలరావు వంక ఆశ్చర్యంగా చూశాడు జగన్నాథం.

ముప్పయ్యేళ్ళ క్రితం గోపాలరావుకీ, యిప్పటి గోపాలరావుకీ తేడా ఏమీ కనిపించలేదు జగన్నాధానికి. నలుగురు జీవించే విధంగా కాకుండా ప్రత్యేకంగా జీవించాలన్న తపన గోపాలరావులో తీవ్రంగా కనిపించేది, కాలేజీ రోజుల్లో.

''ఒకరికోసం ఒకరం జీవిస్తున్నాం' 'ఒకరు లేనిదే ఇంకొకరం బ్రతకలేం' అనేవి వట్టి బూటకపు మాటలు. యవ్వనోద్రేకంలో మాట్లాడే పిచ్చిమాటలు. పది నిముషాల సుఖం కోసం — పెళ్ళికి ప్రత్యేక ప్రయోజనమంటూ ఏమీలేదు నన్నడిగితే!'' — ఇలా సాగేవి అతని మాటలు.

చదువు పూర్తయి, ఉద్యోగం రాగానే చాలా మంది యువకుల చుట్టూ తిరిగినట్టే గోపాలరావు చుట్టూ తిరిగారు, ఆడ పిల్లల తండ్రులు చాలామంది. తనకు పెళ్ళి చేసుకునే వుద్దేశమే లేదని ఖండితంగా చెప్పేవాడతను. ఎంత బ్రతిమాలినా, వినక పోవడంతో, గోపాలరావు మగవాడు కాదనే దుష్ప్రచారం కూడా చేశారు కొంతమంది. అయినా, అతనిలో మార్పు రాలేదు. తన తర్వాత తమ్ముడికి పెళ్ళయ్యేవరకు కొంత ఇబ్బంది పడ్డా, క్రమేపీ అన్నీ సర్దుకున్నాయి కాల ప్రవాహంలో.

తనకు ఆప్తమిత్రుడే అయినా, గోపాలరావు వ్యక్తిత్వం అర్థంకాని విషయంగానే మిగిలిపోయింది జగన్నాధానికి. ఓ గంట సేపయ్యాక —

ఇద్దరినీ లోపలికి పిలిచి, భోజనం వడ్డించింది వసుంధర — భోజనం దగ్గర —



## సినారే బాణీ

సినీ గేయ రచయితల్లో డా.సి.నారాయణరెడ్డిది ప్రత్యేకమయిన వరలి. ఆయన పాట రాస్తున్నపుడే ఆల్‌మోస్ట్ ఆల్ 'ట్యూన్' ఫిక్స్ చేసుకుంటారు. పాడి వినిపించి 'శబాష్' అనిపించుకోడం డా.సి.నారాయణరెడ్డి గారిలో వుంది. అందుకే ఈ రోజుకీ నిత్య వసంతుడిలా, ఉత్సాహంతో మ్యూజిక్ సిటింగ్స్‌లో పాల్గొంటున్నారు. డైరెక్టర్‌కి ఏం కావాలో తెలుసుకోవడంలో దిట్ట.

— సాయిరాం

''ఆయనెప్పుడూ ఇంతే అన్నయ్యగారూ! నన్ను మాత్రం బాగా భోంచేయనే, లేకపోతే చిక్కిపోతావంటూ బలవంతం పెడతారా! తను మాత్రం 'అది తింటే వేడి చేస్తుంది', 'ఇది తింటే జలుబు పట్టుకుంటుంది' అంటూ సగం కడుపుకే తింటారు. వయస్సులో ఎలా వుండేవారు, యిప్పుడెలా అయ్యారో చూడండి!'' అంటూ భర్త మీద ఫిర్యాదు చేసిందామె —

పచ్చడి, నేపుడు, చారు, పెరుగు — కొసరి కొసరి వడ్డిస్తూ గోపాలరావు కూడా సుష్టుగా భోంచేసేలా బలవంతపెట్టింది వసుంధర.

** ** **

రాత్రి ఆలస్యంగా నిద్రపోవడంవల్ల, మర్నాడు గోపాలరావు నిద్ర లేచేసరికి ఎనిమిదయింది. శైశవంలోంచి బాల్యంలోకి అప్పుడే అడుగుపెడుతున్న సూర్యుడు కనబడ్డాడు కిటికీలోంచి. ఎండ బాధ తట్టుకోలేక కిటికీ రెక్క మూయబోయిన గోపాలరావు ఆ పని చేయలేకపోయాడు, ఎదురుగా అందమైన ఆ దృశ్యం కనబడ్డంతో —

''ఈ రోజు నేనైనా నీకు స్నానం చేయిస్తాను. లేకపోతే నువ్వైనా నాకు స్నానం చేయించాలి వసుంధరా. తప్పదంతే!'' షరతు పెట్టాడు జగన్నాథం.

''ఏం? ఎవరి స్నానం వాళ్ళం సొంతంగా చేయడం రాదా మనకి?'' అతని వంక కొంటెగా చూస్తూ, ముసిముసి నవ్వుల్తో అందామె.

''తప్పు, తప్పు! స్నానమనే పవిత్ర కార్యాన్ని, పెళ్ళయిన వాళ్ళు వేర్వేరుగా, విడివిడిగా ఎన్నడూ ఆచరించరాదు. వ్రతాలు, నోములు చేసినట్టే స్నానం కూడా, దంపతులిద్దరూ కలిసి చేస్తేనే పుణ్యఫలం దక్కుతుందని పురాణం నొక్కి వక్కాణిస్తున్నాయి'' సీరియస్‌గా చెప్పాడు జగన్నాథం

''అది ఏ పురాణంలో వుందండీ?'' అమాయకంగా అడిగింది వసుంధర.

''మన్మథ పురాణంలో!'' చెప్పాడు జగన్నాథం






## కానుక

''ఇంతకాలం నించి నన్ను అంతగాఢంగా ప్రేమించావు కదా నా పెళ్లికి రానంటున్నావేం?''

''నీ పెళ్లికి రాను. కానుక మాత్రం తప్పక పంపిస్తా''

''పెళ్లికానుకా, ఏం పంపిస్తావు?''

''థాంక్స్ చెబుతూ నీ భర్తకు ఓ టెలిగ్రాం!''

—సిరిసిల్లా రషీద్ శిక్షక్ (దోస్కల్)

తొణక్కుండా.

''అలాగా స్వామీ! నాకింతవరకు తెలినే తెలీదు!'' అంటూ పక్కనే వున్న మందారపు చెట్టు నుండి పువ్వొకటి తెంచి చెవిలో పెట్టుకుందామె.

తనాడుతున్నది అబద్ధమని భార్యకు తెలిసిపోయిందని, జగన్నాధానికి తెలిసిపోయింది. ''అదలా వుంచవే! ఈ తలచూడు ఎలా మాసిందో! తలంటుకుని ఎన్నాళ్ళయిందో! నూనె పట్టించి, కాస్త స్నానం చేయించవే!'' చిన్న పిల్లాడిలా బ్రతిమాలాడతను.

''మీ వయస్సెంతండీ?'' సీరియస్‌గా అడిగిందామె.

''యాభై నాలుగు దాటుతాయి, ఈ పూర్ణిమకు!'' అంతకంటె సీరియస్‌గా చెప్పాడతను.

''సంవత్సరానికొకటి చొప్పున లెక్క వేసుకున్నా, మొత్తం అన్ని వెంట్రుకల్లేవు తలలో. ఆ జుత్తుకింకా తల స్నానమా ప్రత్యేకంగా?'' బిగ్గరగా నవ్వసాగింది వసుంధర.

''అయితే, నేనొక్కడినే చేస్తాన్లే!'' అంటూ విసురుగా బాత్రూంలోకి దొరబడి పోయాతడను.

నాలుగైదు నిముషాలు దాటినా, నీళ్ళ అలికిడి వినిపించలేదు.

''తెరవండి తలుపు! వస్తున్నానుగా!'' గొంతు తగ్గించి మాట్లాడుతూ, వసుంధర తన గదికేసి చూడ్డంతో, కిటికీ దగ్గరున్న గోపాలరావు పక్కకి తప్పుకున్నాడు చటుక్కున.

కాస్సేపటికి, నీళ్ళ అలికిడితోబాటు, ఆ దంపతుల నవ్వులు కూడా వినిపించసాగాయి గోపాలరావుకి.

''అబ్బా! ఈ వీపు చూడండి, నల్లగా ఎలా మెరుస్తుందో! నేను కాబట్టి చేసుకున్నాను కాని మరొక ఆడదైతేనా?'' వీపు మీద వేడి నీళ్ళు గుమ్మరిస్తూ అంది వసుంధర.

''రంగే కాస్త తక్కువగాని, మనకేమిటోయ్



### మనవడు

"ఏడాదికల్లా పడంటే మనవణ్ణి నాచేతిలో పెట్టాలి కోడలా" అంది అత్త.

"తప్పకుండా ఐదు నెలలోపే పెడతాను" నోరు జారింది కోడలు.

—దేవులపల్లి మధు, (కొత్తగూడెం)

నవ మన్మథులం!" వెనక్కి తిరిగి మీసం మెలివేస్తూ అన్నాడు జగన్నాథం.

"మన్మథునికి మీసాలుండవు తెలుసా?" నవ్వుతూ అందామె.

"అయితే రేపొద్దున తీసేస్తాను. అదెంత పని?" అన్నాడతను తకీమని.

"అవి తీసేస్తే, అస్సలు చూడలేం తమరి దివ్య మంగళ విగ్రహాన్ని!" చెప్పిందామె.

"దివ్యమంగళ విగ్రహం కాబట్టేనోయ్, మనం వయస్సులో వున్నప్పుడు అమ్మాయిలందరూ పడి చచ్చేవాళ్ళు!" బడాయిగా అన్నాడు జగన్నాథం.

"చాల్లెండి, మాటలకేంగాని! శోభనం రాత్రి ఏం చేయాలో తోచక శ్రీవారు కంగారుపడిన సంగతి నాకింకా జ్ఞాపకముంది!" గతాన్ని గుర్తు చేసుకుంటూ తడిసిన అతని ఎదమీద వాలిపోయిందామె. కాస్సేపటికి—

"ముందే అన్నానా నేను, ఈ నీళ్ళు చాలవని! ఒక్కరికి కాదిన నీళ్ళవి. పైగా ఒకరిమీద ఒకరు చల్లుకోవడానికే సగానికి పైగా అయిపోయాయి. ఇప్పుడెలా మీరే చెప్పండి!" సిగ్గుతో అంది వసుంధర.

"దాన్దేముంది? ఇంట్లోకి వెళ్ళి నీళ్ళు పట్టుకురా!" జగన్నాథం అన్నాడు గొంతు తగ్గించకుండానే.

"బావుంది. మీ స్నేహితుడి కంట్లో పడితే ఏమైనా వుందా?" వసుంధర అంది.

"ఆ! ఇలాంటివి చూసి స్పందించే గుణమే వాడికుంటే, ఈ పాటికి పాతికేళ్ళ అబ్బాయో, అమ్మాయో వుండేది వాడికి. ఆ సర్వసంగ పరిత్యాగికెందుకు భయపడతావే!" నవ్వుతూ జగన్నాథం అంటున్న మాటలు గోపాలరావు గుండెల్లోకి దూసుకుపోయాయి.

కిటికీ తలుపులు బిగించి, వాటి సందుల్లోంచి కుతూహలంగా చూడసాగాడతను.

మరో పది నిముషాలకు 'సంయుక్తస్నానం' ముగించుకుని, తడిసిన బట్టలతో, వణికే తనువుంతో ఒకరి పక్కన ఒకరు నడుస్తూ, ఒకరి వెనుక ఒకరు దాక్కోవడానికి ప్రయత్నిస్తూ, పరుగులాంటి నడకతో పెరడుదాటి వంటింట్లోకి జొరబడ్డారు జగన్నాథం దంపతులు.

సరససల్లాపాలు, కుర్రతనంలో చేసుకునే వెర్రి చేష్టలు మాత్రమే అని అందాకా అనుకున్న గోపాలరావు, తన అభిప్రాయం మార్చుకున్నాడు, ఆ దృశ్యాన్ని చూశాక.

ఆ తర్వాత రెండ్రోజుల వరకు రాత్రిళ్ళు సరిగా నిద్రపట్టలేదు గోపాలరావుకు, ఆ దృశ్యం పదేపదే గుర్తు రావడంతో...

** ** **

జగన్నాథం దంపతులు చూపిస్తున్న ఆప్యాయతకు కాలమే తెలియడం లేదు గోపాలరావుకు. ఒకరోజు— తోటలో పక్షుల కిలకిల చప్పుడుకు మెలకువ వచ్చిందతనికి. టైం చూసుకుంటే తొమ్మిదయింది. "ఏమిటో ఏమో! ఈ వూరొచ్చాక ఆలస్యంగా లేవడం అలవాటయింది నాకు. అన్నీ చూసుకోవడానికి జగన్నాథం దంపతులుండబట్టి, నాలో బద్ధకం చోటుచేసుకుంటోంది" అని తనలో తను గొణుక్కున్నాడతను.

ఈపాటికి అన్ని పనులు పూర్తి చేసుకుని, వాళ్ళు తన రాకకోసమే ఎదురు చూస్తుంటారేమోనని— చకచకా తన గదిదాటి, వాళ్ళ గది చేరుకున్నాడతను

ఎదురుగా మంచంలో మూలుగుతూ వసుంధర, పక్కనే వాలు కుర్చీలో జోగుతూ జగన్నాథం కనబడే సరికి అతనికి గుండె ఆగినంత పనయింది.

"ఏమైంది జగన్నాథం?" అడిగాడతను.

"రాత్రంతా వసుంధరకి జ్వరం. మాట మూడుకి తగ్గలేదు. ఇంట్లో మాత్రలుంటే వేశాను. తెల్లారుగట్ల కాస్త నెమ్మదించింది. ఎదలో ఆయాసం ఇంకా అలాగే వుంది!" విచారంగా చెప్పాడు జగన్నాథం. నిద్రలేమితో అతని ముఖం పీక్కుపోయి వుంది.

ఇద్దరి మాటలకు వసుంధర కళ్ళు తెరిచింది నెమ్మదిగా.

"ఏమిటో ఏమో! ఇల్లంతా చక్కగా చూసుకుంటుంది కాని తన ఆరోగ్యం సరిగా చూసుకోదురా వసుంధర. మనకేదైనా వస్తే ఆడవాళ్ళు ఓపిగ్గా పరిచర్యలు చేయగలరు కాని వాళ్ళకొస్తే, అందులో సగం వంతు కూడా చేయలేం మనం. అందుకే నాకనిపిస్తుంది— ఈమెకి రాకుండా ఆ జ్వరమేదో నాకే వస్తే బావుండేదని!" అన్నాడు జగన్నాథం.

"చాల్లెండి, ఆ మాటలకేంగాని!" అని భర్తను విసుక్కుని "కొంచెం అనారోగ్యం కలిగినా ఓర్చుకోలేరన్నయ్యా ఈయన! మూడ్డానికి పులేగాని, సుస్తీ చేస్తే చూడాలి ఈయనగారి పెడబొబ్బలూ, హాహాకారాలు! ఆయనకేమవుతుందోనని అనుక్షణం హడలి ఛస్తాను నేను. అందుకే నేనెప్పుడూ భగవంతుణ్ణి కోరుకుంటా — ఆయనకొచ్చే అనారోగ్యాన్ని నాకే రానిమ్మని" అంది వసుంధర.


ఆ దంపతులిద్దరికీ ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమను చూస్తుంటే, గోపాలరావు గుండె ద్రవించింది అప్రయత్నంగా.

** ** **

వసుంధర ఆరోగ్యం నాలుగైదు రోజుల్లో కుదుటపడింది.

గోపాలరావు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యాడు.

"రేపు మా పెళ్ళిరోజు. రేపుండి, ఎల్లుండి అలాగే వెళ్దువుగాని లేరా!" మిత్రుణ్ణి ఒప్పించాడు జగన్నాథం. పెళ్ళిరోజు మంచి మరిచి






### అనవాయితీ

ప్రతి సంవత్సరం డిసెంబరు 31 అడయార్‌లో జగ్గయ్యగారి మేడమీద గ్రాండ్ పార్టీ సాయంత్రం 6 గంటలకు స్టార్ట్ చేసి అర్ధరాత్రి 12 గం.ల వరకు జరుగుతుంది. అర్ధరాత్రి పన్నెండు గంటలు దాటిన తరువాత అందరూ ముక్త కంఠంతో చెప్పేది 'హ్యాపీ న్యూఇయర్' అని అనుకుంటే పప్పులో కాలేసినట్లే. జనవరి ఫస్ట్ జగ్గయ్య బర్త్‌డే. అందుకే ఆయనకీ అనవాయితీ!

— సాయిరాం

పిండివంటలు తయారుచేసి విందుభోజనం పెట్టింది వసుంధర. రాత్రి, పిచ్చాపాటి మాట్లాడుకుని పడుకునేసరికి, బాగా పొద్దుపోయింది.

ఒక రాత్రప్పుడు, గదిలో బాగా ఉక్కపోసినట్లవడంతో, కిటికీ తలుపు తెరిచాడు గోపాలరావు. చల్లగాలి ఒక్కసారి లోపలికొచ్చి ముఖాన్ని స్పృశించింది ఆప్యాయంగా.

పున్నమి వెన్నెల్లో పూలమొక్కలు మూడముచ్చటగా వున్నాయి. ఆ తోటలో — ఆ పూలమొక్కల మధ్య — నేల మీద కూర్చుని ఎవరో ఇద్దరు వ్యక్తులు! గుండె ఝల్లుమంది. కళ్ళు నలుముకుని మరీ చూశాడు. పచ్చిక మీద, వసుంధర ఒడిలో తల వుంచి పడుకుని, ఆకాశంకేసి మౌనంగా చూస్తున్నాడు జగన్నాథం.

మంచి మనిషి హృదయంలా, నిర్మలంగా వుంది ఆకాశం. ప్రకృతి కాంత వెన్నెల స్నానం చేస్తుంటే, తనివితీరా చూస్తున్నాడు చంద్రుడు.

ఎంత మిత్రుడైనా, ఏకాంతంలో వున్న మనుషులు మాట్లాడుకునే మాటలు వినరాదని ఇంగితం హెచ్చరిస్తున్నా, కుతూహలాన్ని చంపుకోలేకపోతున్నాడు గోపాలరావు. ఆ గది తోటకు గాలివాటంగా వుండడంతో, మాటలు గాలిలో తేలివస్తూ అతనికి స్పష్టంగా వినబడుతున్నాయి.

"వసూ! ఈ వెన్నెల్లో నీ బుగ్గలు దానిమ్మ మొగ్గల్లా వున్నాయి తెలుసా?" అంటున్న జగన్నాథానికి అడ్డుపడిందామె.

"పోనిద్దురూ! ముడతలు పడ్డ ముసలి ముఖాన్ని వర్ణించడమెందుకు?"

"నేను పొగడుతున్నదీ, చూస్తున్నదీ — పాతికేళ్ళ కిందటి నీ ముఖాన్ని!" ఆమె ముఖాన్ని అరచేతుల్లోకి తీసుకుంటూ మెరిసేకళ్ళతో అన్నాడతను.

"అదింకా మీకు గుర్తుందా?" ఆశ్చర్యంతో కూడిన ఆనందంతో అడిగిందామె.

గుర్తుండడమేమిటి? నాకింకా కనబడుతున్నది అదే ముఖం! అన్నాడతను.

పందెపు గుర్రాల్లాంటి ఆలోచనలు, పాతికేళ్ళు వెనక్కి దౌడుతీశాయి.

పెళ్ళి చూపుల రోజు, పెద్దలందరూ తమని ఏకాంతంగా వదిలేసిన ఆ రెండు నిముషాల్లో అతడనే మాటలు అన్నాడు — "నీ బుగ్గలు దానిమ్మ మొగ్గల"ని. ఆ రోజు అందరూ వెళ్ళిపోయాక, తన తోటలోకి వెళ్ళి దానిమ్మ మొగ్గలను తెంచుకొచ్చి, అద్దంలో తన బుగ్గలను వాటితో పోల్చి చూసుకుంది అమాయకంగా!

ఇన్నేళ్ళయినా, భర్తకు తన మీద ప్రేమ సన్నగిల్లకుండా ఇంకా అలాగే వుండడం ఆమెను వుక్కిరిబిక్కిరి చేసింది.

పడుకున్న అతన్ని లేపి కూర్చోబెట్టి, అమాంతం కౌగలించుకుందామె ఆనంద పారవశ్యంలో. అతడి పెదవులు ఆమె బుగ్గల్ని తాకాయి సున్నితంగా. ఆమె కన్నులు అరమోడ్పులయ్యాయి. ఒకరి పేరును ఇంకొకరు జపిస్తున్నారు రామకోటిలాగా. చంద్రుడు సిగ్గుపడుతూ, మేఘాల మాటున ముఖం దాచుకున్నాడు. నిగ్రహం కోల్పోతూ, గోపాలరావు కిటికీ తలుపు మూశాడు వేగంగా.

పూదోటలకు, వెన్నెల రాత్రులకు ఇంకా దూరంకాని మిత్రుణ్ణి చూసి చాలా అసూయపడ్డాడు గోపాలరావు మొట్టమొదటిసారిగా.

** ** **

"వెళ్ళగానే ఉత్తరం రాయరా తప్పకుండా! ఈ పల్లెటూళ్ళో నీకింతకన్నా అతిథి సత్కారాలు చేయలేకపోయామని బాధగా వుందోయ్ మాకు! పైగా వసుంధరకు అనారోగ్యం కూడా ఇప్పుడే కలగాలా?" గోపాలరావుతో అన్నాడు జగన్నాథం.

వసుంధర మౌనంగా నుంచుంది భర్త ప్రక్కన.

గోపాలరావుకి చాలా బాధగా వుంది, ఆ దంపతుల్ని, ఆ వాతావరణాన్ని వదిలి వెళ్ళడానికి.

"ఇక వుంటాము రా!" కదిలే బస్సులోంచి చేయి వూపుతూ అన్నాడతను.

** ** **

ఓ పది రోజులకు వుత్తరమొచ్చింది జగన్నాథానికి. ఆత్రంగా కవరు చింపి, చదువసాగాడతను.

"జగన్నాథం దంపతులకు,

నమస్కరించి వ్రాయునది.

మీ దగ్గర సెలవు తీసుకుని బయలుదేరి, మర్నాటి ఉదయానికి వూరు చేరుకున్నాను క్షేమంగా. ఇప్పుడు నా ఆరోగ్యం బాగానే వుంది.

పదిహేను రోజుల పాటు చక్కని ఆతిథ్యం యిచ్చిన మీకు కృతజ్ఞతలెలా చెప్పుకోవాలో తెలియడం లేదు నాకు. మీ సాన్నిహిత్యం నా ఆరోగ్యాన్నే కాకుండా, ఆలోచన్ని కూడా బాగా మార్చివేసింది.

వయసులో వున్న ఇద్దరి కోరికలు తీర్చేందుకే పెళ్ళి అని అనుకున్నాను యింతవరకు. కాని వయసు మళ్ళింతర్వాతే స్త్రీపురుషులిద్దరికీ ఒకరి అవసరం ఒకరికి ఎక్కువవుతుందని అర్థమైంది నాకిప్పుడు. వయసులో వున్నవాళ్ళు ఎలాగో జీవితపు ఆటుపోట్లను తట్టుకోగలరు. వయసుదాటాకే అసలు కథ మొదలవుతుంది.


కష్టసుఖాల్ని భార్యాభర్తలిద్దరూ కలిపి పంచుకోవడంలో వున్న ఆనందాన్ని ప్రత్యక్షంగా చూసే అదృష్టం నాకు కలిగింది, మీ అతిథిగా వున్నప్పుడు జీవిత భాగస్వామి సమక్షంలో కష్టాలు సగానికి తగ్గిపోతాయి, సుఖాలు రెట్టింపవుతాయి — అన్న విషయం తెలిసింది నాకు.

మిమ్మల్ని చూశాక, పెళ్ళి చేసుకోవాలన్న కోరిక కలిగింది నాకు. వచ్చే నెలలో నేను పెళ్ళి చేసుకోబోతున్నాను. ఈ వయసులో నన్ను పెళ్ళాడే పిచ్చిపిల్ల ఎవరనుకుంటున్నారా? ఆ పిచ్చిపిల్ల పేరు కాత్యాయని. అదే జగన్నాథం వచ్చిన రోజు నా గదిలో ఏడుస్తూ కనిపించిందే ఆవిడ! ఇద్దరమూ యిష్టపడే చేసుకుంటున్నాం.

మా పెళ్ళికి మీరిద్దరూ తప్పకుండా వస్తారని ఆశిస్తూ —

మీ

గోపాలరావు. ✱



## చేపలు

"ఈ రోజు చేపల కూరా! ఎలా కొన్నావ్ కేజీ" అడిగింది ప్రక్కింటి తాయారు.

"కొనలేదాదినా, మున్సిపల్ కుళాయిలో వచ్చాయి"

"ఆ!!"

— డి.భరణీచంద్రశేఖర్ (కర్నూలు)



## కోల్డ్ వార్

ప్రొడ్యూసర్లుగాని దర్శకులుగాని ఆఖరికి నటీనటులుగాని రెహమాన్‌ని పలకించారా ఇంతే సంగతులు 'కట్' అంటున్నాడు ఇళయరాజా! ఇలా రెండు మూడు సంఘటనలు చవిచూసిన రెహమాన్ తమా, అలాంటి నిబంధనలే విధించి, ప్రొడ్యూసర్ని ఒక నెల రోజులు తన చుట్టూ తిప్పించుకొని అతడి మనస్తత్వం తెలుసుకొని నచ్చితేనే కాల్షీట్లు ఇస్తున్నాడు రెహమాన్.

— సాయిరాం

